వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఎన్ఆర్ఐని సన్మానిస్తున్న రాఘవేందర్‌గౌడ్, భాస్కరయోగి

కులకచర్ల, జనవరి 7 : వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా కులకచర్లలో ఏర్పాటు పీఎన్‌పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రచయిత భాస్కరయోగి మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో యువకులు ఉత్తమ గుణగణాలను సాధించాలని దీని వలన జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. ప్రస్తుతం యువకులంతా డబ్బు వెంటపడి విలువలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మానవుడు సేవా భావన కలిగి ఉండాలని అన్నారు. వివేకానంద స్ఫూర్తి అందుకొని గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ బుయ్యని రాఘవేందర్‌రెడ్డి పలు సేవా కార్యక్రమాలకు చేయూతను అందిండం గొప్ప విషయ మన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో పీఎన్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఘనాపురం రాఘవేందర్‌గౌడ్, నాయకులు వెంకటయ్యగౌడ్, ఆంజ నేయులు, రాములు, రాం చంద్ర య్య, చంద్రలింగం, రాజేశ్, శ్రీనివాస్, మల్లేశ్, విజయలక్ష్మి, వేణు గోపాల్‌గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొత్త వైద్యాధికారికి సన్మానం

బంట్వారం, జనవరి 7: మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు నూతనంగా వచ్చిన వైద్యాధికారి మజీద్‌ను స్థానిక నాయకులు, యువకులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలతో కలిసిపోయి ఉత్తమ వైద్య సేవలు అందించాలని కోరారు. ఆసుపత్రికి అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. కార్యక్ర మంలో పోచారం వెంకటేశం, అలంపల్లి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, దోరేటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

ధారూరు, జనవరి 7: అనుమానాస్పద స్థితిలో బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ధారూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది . పోలీసులు, స్థానికులు తెలిపిన వివ రాలు ఇలా ఉన్నాయి. కెరెళ్లి గ్రామానికి చెందిన కావలి నర్సింహులు (48) వ్యవసాయం చేస్తూ జీవించే వాడు. ప్రతి రోజులాగానే ఈ నెల 5న ఆదివారం వ్యవసాయం పనుల నిమిత్తం పొలా నికి వెళ్లి తిరిగిరాలేదు, చుట్టూ పక్కల, బంధువుల వద్ద ఆచూకీ లభించలేదు. మంగళవారం కెరెళ్లి గ్రామ సమీపంలోగల బావిలో చెప్పు, బావి గడ్డపై మరో చెప్పు కనిపించడంతో ఈత గాళ్ల సాయంతో నర్సింహులు మృతదేహాన్ని బయటకు తీసినట్టు తెలిపారు. నర్సింహులు మద్యానికి బానిసై తాగిన మైకంలో కాలుజారి బావిలో పడి చనిపోయినట్లుగా గుర్తించినట్లు వారు తెలిపారు. మృతుడి కుమారుడు కావలి నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధారూరు పోలీసులు తెలిపారు.

వికారాబాద్ మండలంలో మరొకరు..

వికారాబాద్, జనవరి 7 : అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన వికారాబాద్ మండల పరిధిలోని సిద్ధులూరు గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ మండలం సిద్ధులూరు గ్రామానికి చెందిన ఎంకెపల్లి గోపాల్ (52) సోమవారం రాత్రి తలకు తీవ్ర గాయ మై మృతి చెందాడు. విషయం గమనించిన మృతుడి సోదరుడు పరమేశ్వర్ స్థానిక పోలీసు లకు ఫిర్యాదు చేశాడు. మృతుడు గోపాల్, ఆయన కుమారుడు గొడవ పడ్డారు. గొడవలో భాగంగానే మాటా మాటా పెరిగి గోపాల్‌ను హత్య చేసి ఉంటాడని స్థానికులు తెలిపారు. మృతుడు గోపాల్ కుమారుడు చెవిటి, మూగ కావడంతో నిందితుడిని అదుపులోకి తీసుకోలేక పోతున్నట్లు పోలీసులు తెలిపారు. గోపాల్‌ను హత్య చేసే సమయంలో ఎవరూ చూడకపో వడంతో నిందితుడిని గుర్తించలేకపోతున్నట్లు సీఐ తెలిపారు. మృతుడి సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ భీమకుమార్ తెలిపారు.

మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య

యాలాల, జనవరి7: మద్యానికి బానిసై ఓ యువకుడు ఆత్మహత్య చేసుకొన్న సంఘటన యాలాల మండల పరిధిలోని దౌలాపూర్‌లో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం దౌలాపూర్ గ్రామానికి చెందిన వడ్డె బీములు (17) మద్యానికి బాని సయ్యా డు. తల్లిదండ్రులు ఎన్ని సార్లు మందలించినా అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈ క్రమం లో సోమవారం సాయంత్రం మద్యం తాగి ఇంటికి రావడంతో తండ్రి వెంకటయ్య, తల్లి సత్తెమ్మలు మందలించారు. దీంతో ఇంటి నుంచి బయటకు వెళ్లిపోగా, అనుమానం వచ్చిన తల్లిదండ్రులు గ్రామంలో, పరిసర ప్రాంతాల్లో వెతికినా ప్రయోజనం లేకుండా పోయింది. మంగళవారం ఉదయం గ్రామ సమీపంలోని బీమ్యానాయక్ పొలంలో చెట్టుకు ఉరి వేసు కున్నట్లు స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదే హాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గిరి తెలిపారు.

పరిగి బస్టాండ్‌లో చైన్ స్నాచింగ్

పరిగి, జనవరి 7: పరిగి ఆర్టీసీ బస్టాండ్‌లో ఓ మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. వివరాల్లోకి వెళ్తే ధారూర్ మండలం కేరెల్లి గ్రామానికి చెందిన శివలీల తల్లిగారి ఊరైన రాజాపూర్‌కు వెళ్లింది. హైదరాబాద్‌లో నివాసముండే ఆమె తిరుగు ప్రయాణంలో మంగళవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో పరిగి బస్టాండ్‌లో హైద రాబాద్ బస్సు ఎక్కుతుండగా ఆమె మెడలో నుంచి బంగారు గొలుసు దొంగిలించారు. 15 గ్రాముల బంగారు గొలుసు చోరీకి గురవగా, ఈ మేరకు పరిగి పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

పాఠశాలలో నాగుపాము కలకలం

దోమ, జనవరి 7: మండల పరిధిలోని బడెంపల్లి ఉన్నత పాఠశాలలో నాగుపాము కలకం రేపింది. పాఠశాల చుట్టూ వ్యవసాయ పొలాలు ఉండటం వలన నాగుపాము వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఉపాధ్యాయులు పాములు పట్టేవారికి సమాచారం ఇవ్వడంతో పాములు పట్టేవారు వచ్చి పామును పట్టుకొని బయట ప్రదేశంలో విడిచిపెట్టారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు.

20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

హయత్‌నగర్, జనవరి 7 : అక్రమంగా నిల్వ ఉంచిన 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీ సులు పట్టుకున్నారు. ఈ సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం వెలు గుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, పెద్దఅం బర్‌పేట మున్సిపాలిటీ కేంద్రంలోని టాటా సర్వీసింగ్ వెనకనున్న ఏషియన్ రెడ్డికి చెందిన ఒక రూములో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని .. అక్రమంగా నిల్వ ఉంచిన 40 బస్తాలు(20 క్వింటాళ్లు)ను స్వాధీనం చేసుకున్నారు. వాటిని పవర్ సంతోశ్, పవర్ నెహ్రూలు కలిసి చుట్టుపక్కల కాలనీల్లో తక్కువ ధరకు కొనుగోలుచేసి అధిక ధరకు విక్రయించేందుకు గదిలో భద్రపరిచినట్లు తేలింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మాడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

కందుకూరు, జనవరి 7 : నెదునూరులో గల మండల మాడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖా స్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ విష్ణుప్రియ తెలిపారు. మం గళవారం ఆమె మాట్లాడుతూ.. 2025-26వ సంవత్సరానికిగానూ 6 నుంచి 10వ తరగతిలో ప్రవేశం కోసం ఫిబ్రవరి 28 లోపు ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో (http// telangnn msa. cgg.gov) దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ. బీసీ , ఈడబ్ల్యూస్ విద్యార్థులకు రూ. 125, ఇతర విద్యార్థులకు రూ.200లు ఆన్‌లైన్‌లో పరీక్ష ఫీజు చె ల్లించాలని కోరారు. పరీక్షలకు సంబంధించిన ఆల్‌టికెట్లను ఏప్రిల్ 3నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఆరవ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 13న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 7వ నుంచి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుం చి సాయంత్రం 4గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

2047 నాటికి సాగులో యాంత్రీకరణే కీలకం

రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలి
భారతీయ అగ్రి పరిశోధనా
డీజీఎం డా. ఝా

వ్యవసాయ యూనివర్సిటీ, జనవరి 7: రానున్న కాలంలో సాగులో యాంత్రీకరణే కీలకమని, వ్యవసాయ యాంత్రీకరణకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుం దని, భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (అగ్రిక ర్చర్ ఇంజనీరింగ్ భూపాల్) డా. ఎస్ఎన్ ఝా అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రన గర్ ప్రా. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవ సాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జాతీయ ఫార్మ్ ఇంప్లిమెంట్, మిషనరీ 39 వర్క్ షాపులో మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2047 వికసిత్ భారత్ నాటికి, సాగులో 75 శాతం యాంత్రీకరణ సాధించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని ఆయన సూచిం చారు. వ్యవసాయ రంగం రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్నందున పూర్తి స్థాయిలో సహక రించాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖలో అగ్రికల్చర్ ఇంజనీరింగ్‌కు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ వ్యవ సాయ శాఖ కార్యదర్శి అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు ఇప్పటికే ఆదేశాలిచ్చారన్నారు. దేశంలో అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కళాశాలు ఏర్పాటు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అధునాతన టెక్నాలజీలను ఉపయోగించినప్పుడు ఉత్పత్తి, ఉత్పాదక తలు అధికం అవుతాయన్నారు. యువత సాగు వైపు ఆకర్షితులు అవుతారని ఆయన అన్నారు. రానున్న కాలంలో తక్కువ మానవ ప్రమేయంతోనే సాగు చేసే పద్ధ తులు రానున్నాయని వర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య అన్నారు. పీజేటీఏయూ, అఖిల భారత వ్యవసాయ పనిముట్లు, యాంత్రీక రణ సమన్వయ పరిశోధన ప్రాజెక్టు (ఐకార్-సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ , భూపాల్) మూడు రోజులు జరుగనున్నదన్నారు. పంటల సరళి, ఉత్పత్తి, ఉత్పాదకతలలో వివిధ మార్పులు వస్తున్నా యన్నారు. నాటి ట్రాక్టర్ నుంచి నేడు డ్రోన్‌లు, మొబైల్స్, ఆర్టిఫిషియల్ ఇంటలీ జెన్స్, డిజిటలీకరణ విధానాలు సాగులో వస్తున్నాయన్నారు. వ్యవసాయ యాంత్రీక రణలో అధునాతన పనిముట్లు, యంత్రాల అవశ్యకత రోజురోజుకు పెరుగుతుంద న్నారు. వ్యవసాయ విద్యలో అమ్మాయిల శాతం రోజురోజుకు పెరుగుతుందని, ఇది మంచిపరిణామన్నారు. ఈ సందర్భంగా పలు ప్రచురణలను విడుదల చేశారు. కార్య క్రమంలో ఐకార్ ఏడీజీ అగ్రికల్చర్ ఇంజనీ రింగ్ డా. కేపీ సింగ్, ఐకార్- సీఐఏఈ భూపాల్ డైరెక్టర్ సీఆర్ మెహతా, అకోలా, వర్సిటీ పూర్వ ఉప కులపతి డా. మైయాండే, భూపాల్ శాస్త్రవేత్తలు సావంత్, వర్సిటీ డీఆర్ రఘురామిరెడ్డి, డీన్ డా. జెల్లా సత్యనారా యణ, హెడ్ డా. రాజయ్య, విశ్వవిద్యాలయ అధికారులు, శాస్త్రవేత్తలు, బోధన, బోధనే తర సిబ్బంది, రైతులు, విద్యార్థులు పలు పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రపంచంలోనే అతి పెద్ద భద్రతా సంస్థగా పీఎఫ్

అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ శ్రీనివాస్

కార్యక్రమంలో పాల్గొన్న వివిధ విభాగాల ప్రతినిధులు తదితరులు

చర్లపల్లి, జనవరి 7: ప్రపంచంలోనే అతి పెద్ద సామాజిక భద్రతా సంస్థగా పీఎఫ్ పేరు గాంచిందని, కార్మికులు పీఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి పారిశ్రామికవాడ లోని సీఐఏ భవనంలో చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియా, గ్రాండ్ ఇండస్ట్రియల్ కాన్‌క్లేవ్ సంయుక్త ఆధ్వర్యంలో కౌత్సాహిక పారిశ్రామి కవేత్తలు '2.0 చాలెంజస్, ఆపర్చ్యునిటీస్ వే ఎహెడ్' అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని పారిశ్రామికవాడలలో పనిచేస్తున్న కార్మికులు తప్పనిసరిగ్గా పీఎఫ్‌ను తీసుకోవా లని ఆయన సూచించారు. ఎనిమిది కోట్ల క్రీయాశీల కార్మికులకు సేవలందిస్తున్నదని, కార్మికుల నిధి మా వద్ద 25 లక్షల కోట్లు ఉంద న్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడ ఐలా చైర్మన్ రోషిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోనే చర్లపల్లి పారిశ్రామికవాడ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని, చర్లపల్లి పారిశ్రామికవాడలో 15 వందలకు పైగా చిన్న, మధ్య, సూక్ష్మ తరహా పరిశ్రమలు ఉన్నాయన్నారు. పారిశ్రా మికవాడలో పనిచేస్తున్న కార్మికులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం, బీఎస్ఈ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ సంజన్ షా, బీఎస్ఈ గ్రౌండ్ అధ్యక్షుడు వంశీకృష్ణ, మీరా ఈవెంట్స్ ప్రతినిధి ఆనంద్, ఈఎస్ఐసీ డిప్యూటీ డైరక్టర్ నార్ల మహేశ్, నిచ్‌బ్రెయిన్స్ సహా వ్యవస్థాప కుడు, సీఈఓ లక్ష్మి నర్సింహమూర్తి, సీఐఏ అధ్యక్షుడు గోవింద్‌రెడ్డి, కార్యదర్శి అప్పిరెడ్డిలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభా గాల అధికారులు రాజేశ్, నిశన్ సింగ్, సందీ ప్‌రెడ్డి, హరి సూర్య, సతీశ్ కుమార్, మేడ్చల్, సిద్దిపేట జోనల్ మేనేజర్ అనూరాధ, రఘు వీర్, ప్రశాంత్‌లతో పాటు పెద్ద సంఖ్యలో కార్మి కులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

బ్రహ్మ కుమారీలపై ఆరోపణల్లో వాస్తవం లేదు

- వీడియోలు తొలగించాలని హైకోర్టు ఉత్తుర్వులు
- శాంతి సరోవర్ డైరెక్టర్ కుల్‌దీప్ బెహన్

సమావేశంలో మాట్లాడుతున్న శాంతి సరోవర్ డైరక్టర్ కుల్‌దీప్, హైకోర్టు మాజీ ప్రధాన న్యాయ మూర్తి ఈశ్వరయ్య, బ్రహ్మ కుమారిలు అంజలీ, రజనీ, అడ్వకేట్ జయకృష్ణ తదితరులు

శేరి లింగంపల్లి, జనవరి 7: బ్రహ్మ కుమారీస్ సంస్థపై సోషల్ మీడియా, యూ ట్యూబ్ వేది కగా వస్తున్న వార్తలు, ఆరోపణల్లో వాస్తవం లేదని తమ సంస్థ సనాతన ధర్మ సంరక్షణకు ఎల్లప్పుడు పాటుపడుతుందని గచ్చిబౌలిలోని ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవి ద్యాలయం శాంతి సరోవర్ డైరక్టర్ కులదీప్ బెహన్ అన్నారు. గచ్చిబౌలిలోని శాంతి సరోవ ర్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన సమావే శంలో ఆమె మాట్లాడారు. బ్రహ్మ కుమారీస్‌పై వస్తున్న కథనాల్లో వాస్తవం లేదని, తప్పుడు ఆరోపణలతో తమపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. కేవలం ఏదో ఒక నెగ టీవ్ న్యూస్‌తో ప్రజల్లో వైరల్ కావాలనే లక్ష్యం తో కొందరు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. నెగ టీవ్ వార్తలపై ప్రజలు అధిక ఆసక్తిని కనబరు స్తున్న ప్రస్తుత తరుణంలో, దానిని ఆసరాగా చేసుకొని కొందరు తప్పుడు సమాచారం, కథ నాలు సోషల్ మీడియా వేదికగా వైరల్ చేస్తూ బ్రహ్మ కుమారీస్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా పాజిటీవ్ న్యూస్‌తో మనమందరం ముందుసాగాల్సిన అవసరం ఏంతైనా ఉందన్నారు. ప్రపంచ వ్యా ప్తంగా కోట్లాది మంది సభ్యులతో 140 దేశాల్లో బ్రహ్మ కుమారీస్ సంస్థ కార్యకలాపాలు సాగి స్తున్నదన్నారు. హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఈశ్వ రయ్య, ప్రముఖ న్యాయవాది జయకృష్ణలు ఈ సందర్భంగా మాట్లాడుతూ, బ్రహ్మ కుమారీస్ సంస్థపై తప్పుడు కథనాలు, ఆరోపణలు, దుష్ప్రచారంపై ఈ నెల 6న హైకోర్టును ఆశ్ర యించినట్టు పేర్కొన్నారు. ఈ మేరకు హైకోర్టు సదరు వీడియోలను వెంటనే యూ ట్యూబ్, గూగుల్‌ల నుంచి తొలగించాలని ఆయా సంస్థ లకు ఆదేశాలిస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్టు తెలి పారు. బ్రహ్మ కుమారీస్‌పై సోషల్ మీడియా, యూ ట్యూబ్ చ్యానళ్లలో పలు తప్పుడు ఆరో పణలతో దుష్ప్రచారం చేస్తున్న కూకట్‌పల్లికి చెందిన యూ ట్యూబర్ లలిత్ కుమార్, మణి కొండ ప్రాంతానికి చెందిన మహిళ వనితా మైథిలీలపై తెలంగాణలోని సైబరాబాద్ సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్, గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్లలో ఈ నెల 25న, ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి లోని సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్‌లో గత డిసెంబర్ 12న ఫిర్యాదులు చేశామని, వారిపై ఎఫ్ఐఆ ర్‌లు నమోదు అయ్యాయని పేర్కొన్నారు. బ్రహ్మ కుమారీ ఉమారాణి, సరళ బెహన్‌లతో పాటు పలువురు బ్రహ్మ కుమారీస్ ప్రముఖు లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ కార్యాలయాలపై దాడులు

మరోసారి బయట పడ్డ పోలీసు నిఘా వైఫల్యం

సిటీబ్యూరో, జనవరి 7(నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో మరోసారి పోలీసుల నిఘా వైఫల్యం బయటపడింది. కాంగ్రెస్ శ్రేణులు బీజేపీపై దాడి చేయడాన్ని పోలీసులు ముందుగా ఎందుకు గుర్తించలేదనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఆందోళన జరుగుతుందని పోలీ సులకు తెలిసినా దాడిని ఆపలేని పరిస్థితిలో ఉండటం గమనార్హం. ఏడాది కాలంగా చాలా సార్లు పోలీసుల నిఘా వైఫల్యం బయటపడింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన, అదే క్రమంలో నేడు కాంగ్రెస్, బీజేపీ కార్యాలయాలపై దాడుల విషయంలోనూ పోలీ సులు ఫెయిల్ అయ్యారనే విమర్శలు వస్తున్నాయి.

కాంగ్రెస్ శ్రేణులు తాము ధర్నా చేస్తామంటూ పోలీసుల నుంచి అనుమతి తీసుకున్నారని, అయితే పోలీసుల కండ్లు కప్పి బీజేపీ కార్యాలయం వద్దకు చేరుకొని దాడి చేశారని పోలీసులు చెబుతున్నారు. ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఎంపీ, కాంగ్రెస్ అగ్ర నాయకురాలైన ప్రియాంకపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆందోళన చేస్తామంటూ కాంగ్రెస్ శ్రేణులు పోలీసుల వద్ద అనుమతి అడిగినా ముందు చూపుతో పోలీసులు వ్యవహరించకపోవడంపై విమర్శలు వస్తు న్నాయి. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్, బీజేపీ కార్యాలయం నాంపల్లిలో సమీపం లోనే ఉంటాయి. అలాంటిది పోలీసులు కనీసం దాడి జరిగే అవకాశాలను పసిగట్టకపోవడం.. పోలీసుల నిఘా దిగజారిపోవడం ఆందోళన కలిస్తున్నది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గాంధీ భవన్ ముందే బీజేపీకి వ్యతిరేకంగా శాంతియుత పద్ధతిలో ధర్నా చేసి నిరసన వ్యక్తం చేస్తామని అనుమతి తీసుకున్నారని నగర పోలీసు అదనపు కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్ వెల్లడించారు. అయితే ఊహించని విధంగా యూత్ కాంగ్రెస్ నాయకులు బీజేపీ ప్రధాన కార్యాలయం వైపు వేర్వేరు గా అక్కడకు చేరుకున్నారని తెలిపారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేశామని వెల్లడించారు.

ఎస్పీవోల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

సిటీబ్యూరో, జనవరి 7(నమస్తే తెలంగాణ): నగర పోలీస్ కమిషనరేట్‌లో 191 మంది ప్రత్యేక పోలీస్ అధికారులుగా (ఎస్పీఓస్) తాత్కాలిక పద్ధతిలో నియమిస్తున్నట్లు కార్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మాజీ సైనికులు, మాజీ పారామిలిటరీ బలగాలు, రిటైర్డు పోలీసు సిబ్బంది నుంచి మాత్రమే ఈ దరఖాస్తులు స్వీకరిస్తామని వెల్లడించారు. మాజీ సైనికుల వయస్సుల 01-01-2025 నాటికి 58 ఏండ్ల కంటే తక్కువగా ఉండాలి, మాజీ పారామిలిటరీ, రిటైర్డు పోలీసు సిబ్బంది రెండేండ్లలోపు సర్వీస్ నుంచి ఉద్యోగ విరమణ పొందిన వారై ఉండాలి, గరిష్ట వయో పరిమితి 61 ఏండ్లు అని పేర్కొన్నారు. నెలకు రూ.26వేలు గౌరవ వేతనం ఇస్తామని, సెలవులకు అర్హత లేదని, వేతనం చెల్లింపు లేకుండా అవసరమైతే సెలవులు మంజూరు చేస్తారని వివరించారు. అర్హులైన ఆసక్తి కల్గిన అభ్యర్థులు పేట్ల బురుజులోని సిటీ ఆర్మ్‌డ్‌ఫోర్స్(కార్) హెడ్ ఆఫీస్‌లో ఈనెల 25వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

తాను మరణిస్తూ.. ఐదుగురికి పునర్జన్మ

కేశ అలివేలు(ఫైల్)

ఖైరతాబాద్, జనవరి 7: తాను మరణించినా ఐదుగురికి పునర్జన్మ ఇచ్చారు. జీవన్‌దాన్ నోడల్ అధికారి ప్రొఫెసర్ శ్రీభూషణ్ రాజ్ తెలి పిన ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి మండలం వేపూర్‌కు చెందిన కేశ అలివేలు(53) మహిళా రైతు. ఈనెల 2వ తేదీన ఇంట్లో ఉండగా, ఒక్కసారిగా అపస్మారక స్థితిలోకి చేరుకొని పడిపోయింది. దీంతో కుటుంబసభ్యులు ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా, 6వ తేదీన బ్రెయిన్ డెడ్‌కు గురైనట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబసభ్యులను కలి సిన జీవన్‌దాన్ ప్రతినిధులు అవయవదానం విశిష్టతను వివరించగా, అందుకు అంగీకరిం చారు. ఆమె శరీరం నుంచి కాలేయం, రెండు మూత్రపిండాలు, కార్నియాలను సేకరించారు. జీవన్‌దాన్ ఆధ్వర్యంలో ఈ ఏడాది ఐదు అవయదానాలు నిర్వహించినట్లు డాక్టర్ తెలిపారు.

'గొల్ల గట్టు'ను రాష్ట్ర పండుగగా గుర్తించాలి

ఓయూలో పలు విద్యార్థి సంఘాల డిమాండ్

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 7: వచ్చే నెలలో సూర్యాపేట జిల్లాలో వారం రోజుల పాటు జరుగబోతున్న గొల్ల గట్టు లింగమం తుల జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని ఉస్మానియా యూనివర్సిటీలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశాయి. ఓయూ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ నెల 11న జరుగనున్న గొల్ల గట్టు సాంస్కృతిక చరిత్ర సదస్సు పోస్టర్‌ను మంగళవారం ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థి నాయకులు మాట్లాడుతూ, జాతరకు పూర్తి కాల చైర్మన్, కమిటీని ఏర్పాటు చేయా లని ప్రభుత్వాన్ని కోరారు. జాతర సమయం లోనే పరిమితమైన నిధులు కాకుండా అధిక నిధులు కేటాయించి, సంవత్సరం పొడు గునా మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గొల్ల గట్టు జాతరపై అగ్రవర్ణాలు చేస్తున్న కుట్రలను మానుకుని అక్కడ యాద వులు ఆశ్రిత కులాలైన బైకాని వారిని ప్రభుత్వం గుర్తించి, వేతనాలు చెల్లించాల న్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వట్టె జానయ్య యాదవ్, పిల్లి రామరాజు యాదవ్, లక్ష్మణ్ యాదవ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, కృష్ణ యాదవ్, బారి అశోక్ యా దవ్, కడారి రమేశ్ యాదవ్, నూకల మధు, కాయిత సతీశ్, నానబాల సంతోష్ యాదవ్, మహేశ్, శివశంకర్, సురేశ్ యాదవ్ తదిత రులు పాల్గొన్నారు.

గొల్ల గట్టు సాంస్కృతిక చరిత్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరిస్తున్న విద్యార్థి నాయకులు

గొప్ప కవితా రచనలు చేసిన శ్రీశ్రీ

శాసన మండలి బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి

ముషీరాబాద్, జనవరి 7: చిక్కడపల్లి త్యాగ రాయ గాన సభలో జరుగుతున్న ఎందరో మహానుభావులు మధర స్మృతులలో భాగంగా మంగళవారం ప్రముఖ తెలుగు కవి, రచయిత శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ) సంస్మర సభ జరిగింది. ఈ కార్యక్ర మంలో శాసన మండలి బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ముఖ్య అతి థిగా పాల్గొని శ్రీరంగం శ్రీనివాసరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం, ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీ రాసిన మహాప్రస్థానం, జగన్నాథుని రథ చక్రాలు, గర్జించు రష్యా వంటి గొప్ప కవి తలను సంకలనం చేసి మహా ప్రస్థానం అనే పుస్తకాన్ని ప